# స్తంభాద్రి హాస్పిటల్

## ఖమ్మంలో అట్టహాసంగా ఆరంభం నేడే

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో, వైరా రోడ్ ఆర్‌సీఎం చర్చి ఎదురు రోడ్‌లో అధునాతన హంగులతో నిర్మించిన అత్యాధునిక వైద్యశాల స్తంభాద్రి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. నేడు ఆదివారం ఉదయం జిల్లాకు చెందిన ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభించుకునేందుకు ముస్తాబైంది. ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలోనూ హైదరాబాద్‌కు దీటుగా దినదినాభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే పలు మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లు ఖమ్మంలో కొలువుదీరి ఉండగా, తాజాగా హైదరాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ తదితర నగరాలకు ఏమాత్రం తగ్గని విధంగా హై అడ్వాన్స్‌డ్ వైద్య సేవలకు కేరాఫ్‌గా నిలిచేలా స్తంభాద్రి హాస్పిటల్ నేడు ప్రారంభానికి రెడీగా ఉంది. జాతీయ వైద్యుల దినోత్సవానికి సరిగ్గా ఒకరోజు ముందు అంటే నేడు ఆదివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభించు కునేందుకు స్తంభాద్రి హాస్పిటల్




ముస్తాబవుతోంది. ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలో బాహుబలి వైద్యులుగా పేరు సంపాదించిన డా.గట్టినేని సురేష్, డా.మేదరమెట్ల అనిల్‌కుమార్, డా.రాఘవేంద్ర గుమ్మడి, డా.హర్షతేజ పేర్ల, డా.కృష్ణ సుమంత్ దోగిపర్తి తదితర వైద్య నిపుణులు స్తంభాద్రి హాస్పిటల్‌లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఖమ్మం నడిబొడ్డున వైరారోడ్‌లోని ఆర్‌సీఎం చర్చికి ఎదురు రోడ్, నెహ్రూ నగర్‌లో నేడు గ్రాండ్ ఓపెనింగ్‌కు సిద్ధంగా ముస్తాబైన స్తంభాద్రి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.

### ప్రారంభోత్సవానికి జిల్లా ముఖ్యనేతలు

నేడు(ఆదివారం) ఉదయం గ్రాండ్‌గా ఓపెనింగ్ కానున్న స్తంభాద్రి హాస్పిటల్‌ను తమ స్వహస్తాలతో ప్రారంభించేందుకు జిల్లాకు చెందిన అతిరథ మహారథులు హాజరుకానున్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విశిష్ట అతిథులుగా ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి), ఎమ్మెల్సీ తాతా మధు, ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎంహెచ్ఓ డా.బి.మాలతి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డా.కంభంపాటి నారాయణరావు, డా.కే.జగదీష్‌బాబు, ట్రెజరర్ డా.స్వప్న, విశిష్ట అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వై.విక్రమ్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కార్పొరేటర్ బీసీ క్లమెంట్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో పాటు పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరుకానున్నారు.